విశాలాంధ్ర కృష్ణా జిల్లా

తలశిల మృతి ఆక్వారంగానికి తీరనిలోటు

విశాలాంధ్ర-చల్లపల్లి : ఆక్వారంగ ప్రముకులు తలశిల శ్రీనివాస్ మృతి ఆక్వారంగానికి తీరనిలోటని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ అన్నారు. ఇటీవల మృతిచెందిన సాగర్ ఆక్వాఫీడ్స్ అధినేత తలశిల శ్రీనివాస్ సంస్మరణ సభ స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పారిశ్రామికవేత్తలు, రాజకీయవేత్తలు, వివిధ రంగాల ప్రముకులు పాల్గొని శ్రీనివాస్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించి ఆక్వారంగంలో శ్రీనివాస్ ఎదిగిన తీరును తెలియచేశారు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ప్రముకులు సబ్బినేని బుచ్చిరామయ్య, మద్దిపట్ల జగన్మోహనరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, కోనేరు బలరాం, యద్దనపూడి మధు, పాలడుగు రత్నబాబు, సబ్బినేని బోసు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై అన్నదాత ఆగ్రహం

సాంకేతిక సమస్యలు పరిష్కరించటం లేదంటూ ఆందోళన
ఆఫ్‌లైన్‌లో ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్

విశాలాంధ్ర-చల్లపల్లి : ధాన్యం కొనుగోలులో నెలకొన్న తాత్సారం, రైతుల ఇబ్బందులపై అన్నదాతలు ఆగ్రహం చెందారు. రోజుల తరబడి ధాన్యం దిగుమతి కాకపోవటం, సాంకేతిక సమస్యలను పరిష్కరించకపోగా సమస్యలను చెబితే అమర్యాదకరంగా మాట్లాడుతున్నారంటూ మండిపడుతూ ఆందోళనకు దిగారు. చల్లపల్లి మండలం వక్కలగడ్డలో శనివారం మధ్యాహ్నం రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... గ్రామానికి చెందిన మల్లంపాటి చైతన్యకు చెందిన ట్రాక్టర్లో ఓ రైతు ధాన్యం మాజేరు రైస్ మిల్లుకు కేటాయించటంతో శుక్రవారం సాయంత్రం ధాన్యం లోడుతో ట్రాక్టర్ మాజేరు వెళ్లింది. జీపీఎస్ ట్రాకింగ్లో ఫొటో తీయాల్సి ఉండటంతో సర్వర్ పనిచేయకపోవటంతో ధాన్యం అన్లోడ్ చేసి ట్రాక్టర్లో తిరిగివచ్చేశారు. శనివారం ఉదయం ట్రాక్టర్ను తీసుకురావాల్సిందిగా ఫోన్చేయటంతో మళ్లీ మాజేరు వెళ్లగా ఫొటోతీసుకున్న తర్వాత తిరిగివచ్చేశారు. అయినప్పటికీ ధాన్యం అన్లోడ్ అయినట్లు ఆర్బీకేలో క్లియరెన్స్ రాలేదు. దీంతో ఆ ట్రాక్టర్ ఇంకో లోడుకు వెళ్లేందుకు అవకాశం లేదు. అధికారులకు ఫోన్చేసి వారి సూచన మేరకు ఆర్బీకేలో ప్రచురించిన జీపీఎస్ అండ్ టెక్నికల్ టీం సభ్యునికి ఫోన్ చేస్తే ఆయన దురుసుగా మాట్లాడారని రైతులు తెలిపారు. జీపీఎస్ పనిచేయకుంటే ట్రాక్టర్ను గోతిలో పడేయాలనీ, రెండు నెలలు పనిచేసేవారు ఎక్స్ట్రాలు చేయవద్దంటూ సిబ్బంది పట్ల అమర్యాదకరంగా ప్రవర్తించారని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న ఇబ్బందులపై రైతుల ఆగ్రహం కట్టలుతెంచుకుని ఆందోళనకు దిగారు. ధాన్యం లోడును రోడ్డుకు అడ్డంగా పెట్టి రైతులు ధర్నాకు దిగారు. ఆఫ్లైన్లోనే ధాన్యం కొనుగోలు చేయాలనీ, ధాన్యం తోలిన వెంటనే డబ్బులు చెల్లించాలనీ, రైతులను కించపరిచేలా మాట్లాడిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న చల్లపల్లి సీఐ సిహెచ్. నాగప్రసాద్, ఎస్ఐలు సిహెచ్. చిన్నబాబు,కుడిపూడి శ్రీనివాస్ లు సంఘటనా ప్రదేశానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. సమస్య ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించుకుందామని ప్రజలకు అసౌకర్యం లేకుండా ఆందోళన విరమించాలని సూచించి రైతులతో ఆందోళన విరమింపచేశారు. టెక్నికల్ టీం సభ్యుడితో సీఐ ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషిచేయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నేతలు అట్లూరి వెంకటేశ్వరరావు, గుత్తికొండ రామారావు, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, మల్లుపెద్ది బోసు, హనుమానుల సాయి, వీర్ల మదుసూధనరావు, రైతులు పాల్గొన్నారు. కొద్దిసేపటి తర్వాత ట్రాక్టర్కు సంబంధించిన సాంకేతిక సమస్య పరిష్కారమయ్యింది.

కష్టానికి తగిన వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర-గుడివాడ : కార్మికులు కష్టాపడి పనిచేస్తున్నప్పటికి శ్రమకు తగిన వేతనం చెల్లించడం లేదని, కార్మికులకు తక్షణమే ఇఎస్ఐ, ఇపిఎఫ్‌ను వర్తింపచేయాలని ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ టి.తాతయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎన్జీవోహోమ్‌లో కొఠారి నరసింహారావు ప్రాంగణంలో గుడివాడ నియోజవర్గ ఏఐటియుసి 4వ మహాసభను ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు దుంపల నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కన్వీనర్ తాతయ్య మాట్లాడుతూ కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను నేటి ప్రభుత్వాలు కలరాస్తునయన్నారు. సమాన పనికి సమాన వేతనం అందిచలసిన ప్రభుత్వాలు కార్మికులు చేస్తున్న పోరాటాలు చేయాకుండ అక్రమ అరెస్టులు చేస్తున్నయన్నారు. హామిలు కార్మికులకు, మున్సిపల్, మెడికల్, ఇతర కార్మికులకు ఇఎస్ఐ, ఇపిఎఫ్‌ను వర్తింప చేయాలన్నారు. గుడివాడ పట్టణంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, హామిలకు జిప్లస్ త్రీలో ఇల్లు కేటాయించాలని, కార్మికులు ప్రమాద వశాచు చనిపోతే తక్షణమే బేషర్తుగా రూ.10వేలు నష్టపరిహారం ఇవ్వలని, 60సం॥లు దాటిని కార్మికలుకు రూ.5వేలు పించన్ ఇవ్వాలని, కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఏఐటియుసి కన్వీనర్ గూడపాటి ప్రకాష్‌బాబు, కో- కన్వీనర్ చింతలూరి సత్యనారయణ, ఆర్టిసి ఎంప్లాయిస్, మున్సిపల్ యూనియన్ నాయకులు పి.రంగారావు, మదుగుల రేణ్‌శివకుమార్, పి.రంగారావు, తదితరు కార్మిక సంఘల నాయకులు పాల్గొన్నారు.

ఎడ్ల బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), కొడాలి చిన్నిల ఆధ్వర్యంలో స్థానిక లింగవరం రోడ్డులోని కె క్వన్షన్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ టూ వైయస్సార్ జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శన మూడవ రోజుకు చేరుకున్నాయి. శనివారం సేద్య విభాగంలో జరుగుతున్న ప్రదర్శనను ఎన్టీఆర్ టూ వైయస్సార్ ట్రస్టు సభ్యులు వల్లురుపల్లి సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో పాల్గొన్న పశుపోషకులకు సుధాకర్ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాలడుగు రాంప్రసాద్, వల్లభనేని బానుప్రకాష్, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

కళాకారులను ఆదుకోవాలి : గూడపాటి

విశాలాంధ్ర-గుడివాడ : కళలు అంతరించికు పోయి ఎంతో మంది కళాకారులు నేడు ఆర్థికంగా చితికిపోయరని వారికి ప్రతి ఒక్కరు తమ వంతు సహయం అందిచాలని నేషనల్ హైవే ఆఫ్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ గూడపాటి భానుప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో కళాకారుల సమైక్య అద్వర్యంలో పేద కళాకారులకు ముఖ్య అతిథిగా పాల్గొన్న నేషనల్ హైవే ఆఫ్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ గూడపాటి భానుప్రసాద్ చేతుల మీదుగా దుస్తులు, పిండి, వంటలు సంక్రాంతి కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సమైక్య గౌరవాధ్యక్షులు బి.రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు విన్నకోట సత్యనారాయణ, దేవస్థానం చైర్మన్ జవ్వాజి గంగరాజు, వసుద బసవేశ్వరరావు. సుఖమంచి మల్లిక్, ఆత్మకూరు సాంబశివరావు ,అమ్ముల సువర్ణ, నల్లారి శ్రీనివాసరావు, బాబు, లోయ రాధాకృష్ణ, ముత్యాల నాగేశ్వరరావు, నాగేశ్వరావు, శేషగిరిరావు, సత్యం, పార్వతి, బి.నాగలక్ష్మి, డి.వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడిలో ముగ్గులు పోటీలు

విశాలాంధ్ర -కూచిపూడి : కూచిపూడి రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం, మొవ్వ మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం సంజీవిని వైద్యాలయ ప్రాంగణంలో మహిళలకు ముగ్గురు పోటీలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు లో భాగంగా నిర్వహించిన ఈ పోటీలకు పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో మహిళల నుంచి విశేష స్పందన లభించింది.ఈ పోటీలకు 16 సంవత్సరాల పైబడిన 150 మందికి పైగామహిళలు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలతో రవి ప్రకాష్ సిలికానాంధ్రసంజీవిని వైద్యాలయం ప్రాంగణంలోసంక్రాంతి శోభ వెల్లి విరిసింది. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాఖ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆనంద్,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ చైర్మన్ తోట బాలాజీ, వైద్యాలయంఏఓ జొన్నలగడ్డ హనుమకుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ,దోనేపూడి శివరామయ్య, మద్దాల కామేశ్వరరావు, వైద్యాలయం సలహా మండల సభ్యులు పాగోలు రమేష్ బాబు, గోపిశెట్టిరంగారావు, పామర్తి శివ కుమార్.తదితరులు పాల్గొనగా న్యాయనిర్ణయతలుగా గణిత ఉపాధ్యాయురాలు మేకా రాణి (బార్లపూడి), డ్రాయింగ్ టీచర్ వడ్లమూడి ప్రసాదరావు (ఘంటసాల), ప్రవాస భారతీయురాలు చింతలపూడి జ్యోతి (యూ.ఎస్.ఏ) వ్యవహరించారు.

అంగన్‌వాడీల సంతకాల సేకరణ

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రజాసమస్యలు ఉంటే జగనన్నకి చెబుదామంటూ కార్యక్రమాన్ని చేపట్టిన జగనన్న మా సమస్యలుకూడా ఆలకించవయ్య అంటు అంగన్వాడి కార్యకర్తలు పాదచారుల నుండి సంతకాల సేకరణ నిర్వహించరు .బంటుమిల్లి ప్రాజెక్టు పరిదిలోని అంగన్వాడి కార్యకర్తలు ,హెల్పర్లు చేపట్టిన సమ్మె శనివారం 33వ రోజుకు చేరుకుంది. సమ్మె కార్యక్రమంలో బాగంగా స్థానిక బస్ స్టాండు సెంటర్ నందు ప్రయాణీకులతోను, పాదచారులతోను సంతకాలు చేయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ రాష్ట్ర ప్రజలకు అధికారికంగా ఎటువంటి సమస్యలు ఉన్న జగనన్నకి చెబుదాం అంటు ఫోన్ చేయండి, తక్షణమే మీ సమస్య పరిష్కారమైపోతుంది అన్నావు మరి మేము మీ రాష్ట్రంలోని మహిళలం కాదా ? మా సమస్యలు మీకు వినిపించడం, కనిపించడంలేదా అని ప్రశ్నించారు. వీరికి ప్రజాసంఘాల నాయకులు పరుచూరి ధనశ్రీ, గౌరిశెట్టి నాగేశ్వరరావు, మాజేటి శివశ్రీనివాసరావు, లంకదాసుల అజయ్ గోష్ తదితరులు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన మండలాల అంగన్వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు ..

కోటిసంతకాల ఉద్యమం

విశాలాంధ్ర-కూచిపూడి : ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నిరవధిక సమ్మె 33 వ రోజు సందర్భంగా శనివారం సంతకాల సేకరణతో నిరసన తెలియజేశారు. అంగన్వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజల వద్ద నుండి కోటి సంతకాల తో ముఖ్యమంత్రి కిపంపించేందుకు చర్యలు చేపట్టి అంగన్వాడి సిబ్బంది నిరసన తెలియజేస్తున్నారు. వీరి ఉద్యమానికి యూటీఎఫ్ జిల్లా నాయకులు ఎల్ నరేంద్ర , చల్లపల్లి మండల అధ్యక్షులు యు నాంచారయ్య, యోగా మాస్టర్ వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా తదితర ఉపాధ్యాయులు సంఘీభావం తెలిపారు.

స్వతంత్ర అభ్యర్ధులుగా పోటీ చేస్తాం.. : కురవ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పక్షాలు తమ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలనే లేకుంటే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని కరువ,మాదాసి కరువ,మాదారి కరువ, పొలిటికల్(జేఏసీ)ఛైర్మన్ కురువ రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సామాజిక వర్గం రాయలసీమ ప్రాంతంలో అధికంగా ఉన్నారని అయినా పాలకులు తగిన గుర్తింపు ఇవ్వటంలేదన్నారు. గత 40 సంవత్సరాలుగా రాజకీయంగా ప్రాధాన్యత లేకపోగా ప్రతి పార్టీ అన్యాయానికి గురి చేస్తూ వస్తోందని అవేదన వ్యక్తం చేశారు.కురువలకు కర్నూలు జిల్లాలో ఒక ఎంపీ, రెండు ఎమ్మెల్యే స్థానాలను ప్రతి పార్టీ కేటాయించాలన్నారు. జిల్లాలో 4 లక్షలకు పైగా జనాభా కలిగిన కురువ కులానికి రాజకీయ పార్టీలు బత్తిన కిరణ్ కుమార్ మాట్లాడుతూ రెండు పార్టీలు మా కులస్తులకు సీట్లు కేటాయిస్తే గెలిపించి లోక్ సభ,శాసనసభలోకి పంపిస్తాం,రాజ్యాధికారి దిశగా మేం కూడా అడుగులు వేస్తామని అన్నారు.గడిచిన 23 ఏళ్లలో మా కులస్తులకు ఎటువంటి పదవి ఇచ్చింది లేదు, మమ్మల్ని గుర్తించిన లేదు, కేవలం ఓటు బ్యాంకు మాత్రమే గుర్తిస్తున్నారు. మాకు దాని వల్ల అన్యాయం జరుగుతుంది.మమ్మల్ని గుర్తించిన పార్టీలు టికెట్లు ఇవ్వండి అని తాము గెలిపించుకొనే సత్తా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలోజి.ఎం.కె మహేంద్ర,ఎస్.సుంకన్న,పురుషోత్తం, కురువ జయ ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

పందేలకు సై అంటున్న పుంజులు

బరులు సిద్ధం..... పుంజులకు భారీ డిమాండ్

విశాలాంధ్ర-పమిడిముక్కల: సంక్రాంతి పండుగ అంటేనే చిన్న,పెద్ద తేడాలేకుండా రెట్టింపు ఉత్సాహంతో కోడి పందాలు, యడ్ల పందాలు రకరకాల వాట°తో తీరిక లేకుండా పందెపు రాయుళ్ళు వారి పని లో నిమగ్నమైయున్నారు. సంక్రాంతి వచ్చిందంటే కోడి పందాల రాయుళ్ల లకు పండుగే... పండుగ. మండలం లో పందేల కోసం బరులను సిద్దం చేస్తున్నారు.సంక్రాంతి కోసం పందెపు కోడిపుంజులను పెంచేవారు భారీ ధరకు విక్రయిస్తున్నారు.కోడి పుంజులను పెంచడం ద్వారా చాలా మంది కి ఉపాధి కూడా లభిస్తోంది.వాటికి సమయానికి ఆహారం నీరు కసరత్తు చేయుంచుటకు ప్రత్యేక నిపుణులు అవరమని యాజమానులు అంటున్నారు.ప్రస్తుతం ముళ్ళపూడి, వీరంకిలాకు,మేడూరు తదితర ప్రాంతాల్లో పుంజులను పెంచి ఈ సమయంలో రకాన్ని బట్టి పుంజు రేటు పలుకుతుంది.ఒక్కొక్క పుంజు కి రూ.25000 ల నుండి రూ.2 లక్షల వరకు వెచ్చించి పందెపు రాయుళ్ళు కొనుగోలు చేస్తుంటారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ముళ్ళపూడి, అడ్డరోడ్డు, వీరంకిలాకు మేడూరు తదితర ప్రాంతాల్లో వారివారి పలుకుబడి నుపయోగించి బరులు సిద్ధం చేసుకుంటున్నారు.దీనితో పాటుమద్యం భారిగా నిల్వలు చేస్తున్నారని సమాచారం.పండుగ దగ్గర పడుతుండటంతో పనులన్నీ పక్కన పెట్టి పందెల పై కేంద్రీకరిస్తున్నారు.ఈ పందాలకు పరిసర ప్రాంతాల్లో వారే కాకుండా కర్నూలు, కడప, హైదారాబాద్, గోదావరి జిల్లా నుండి వచ్చి ఇళ్ళు అద్దెకు తీసుకుని పందాలు వేస్తారు.ఇలా వచ్చిన వారికి భోజన వసతి సౌకర్యాలు నిర్వాహకులు ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది.ఏదిఏమైనా పండుగ మూడు రోజులు పందాలు,మద్యం, కోట్లల్లో వ్యాపారం సాగుతుందని ప్రజలు అంటున్నారు.ఈ సందర్భంగా కరోనా అని ప్రచారం లో వున్నా అగేవారు కనపడుట లేదు.ఎవరి ఏర్పాట్లు వారి చేసుకుంటున్నారు.

కోడిపందాలకు సిద్ధమవుతున్న బరులు- ధ్వంసం చేస్తున్న పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : కలెక్టర్, ఎస్పీ కోడిపందాలకు అనుమతులు లేవని హెచ్చరిస్తున్నా, నాయకులు పెడచెవిన పెట్టి బరులు సిద్ధం చేస్తూ ఉండటంతో పోలీసులు ఆ బరులను ధ్వంసం చేస్తున్నారు. కృష్ణాజిల్లా లోని కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన, ఉయ్యూరు, పామర్రు, గూడూరు, అవనిగడ్డ మండలాలలో బరులు సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తుంది. అధికార పార్టీ మాత్రమే కాకుండా ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం, జనసేన పార్టీలకు సంబంధించిన బరులు యధావిధిగా తయారవుతున్నాయి. యువత పక్కదారి పట్టకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు జిల్లా మొత్తంగా ఏర్పాటు చేసిన బరులను ధ్వంసం చేస్తున్నామని, సంక్రాంతి సందర్భంగా సాంప్రదాయ క్రీడలు మాత్రమే నిర్వహించాలని, ఎవరైనా జూద క్రీడలు నిర్వహించినా, ఆడినా, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ అబీబ్ భాష హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను ఎస్ఐ గణేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని పెంచుకోవాలి

సందర్భంగామొవ్వ తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయఅధికారిణి తూములూరి కృష్ణకుమారి శాలువాతో, కోఆప్షన్ సభ్యులు పరిశుద్ధ రాజు జ్ఞాపకతోఆమెను సత్కరించారు.

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రంథాలయాలలో సాంకేతిక పరమైన పుస్తకాల పఠనం ద్వారా యువత విజ్ఞానాన్ని పెంపొందించుకుని, పోటీ తత్వ పరీక్షలుకు హాజరై ప్రభుత్వ సంస్థలలో, కార్పొరేట్ సంస్థలలోఉపాధి పొంది ఉన్నతులుగా ఎదగాలని కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్.పర్సన్ తిప్పరమల్లి జమలా పూర్ణమ్మ ఆకాంక్షించారు. మొవ్వ తృతీయ శ్రేణి గ్రంథాలయ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన దుకాణంను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాన్ని తనిఖీలు నిర్వహించి రికార్డులు, పుస్తకాలస్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. దీనికోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అత్యంత విలువైన పుస్తకాలను గ్రంథాలయాలకు అందజేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు ఆమెతో లైబ్రరీ కి సంబంధించిన విషయాలను చర్చించారు. ఈ

బీసీలకు ప్రాధాన్యత : కాగిత

విశాలాంధ్ర-గూడూరు : పెడన నియోజకవర్గం గూడూరు మండలం, శారదయి పేట, గ్రామంలో శనివారం పార్టీ నాయకుడు బొర్రా శ్రీను ఇంటి ప్రాంగణంలో జైయహో బీసీ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ పెడన నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ రోజున గూడూరు మండలంలో నిర్వహించిన జైహెూ బీసీ సభకు అశేష జన వాహిని మధ్య బీసీలు అందరూ, టీడీపీముఖ్య నాయకులు పాల్గొనడం ఆనందదాయకంగా ఉందన్నారు. బీసీలకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం తెలుగు దేశం ప్రభుత్వం ఆనాటి మన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు.. బీసీలకు రిజర్వేషన్ కల్పించి, బీసీల సంక్షేమ పథకాలను ప్రారంభించి నటువంటి వ్యక్తి మన నందమూరి తారకరామారావు .. ఈ రోజున ఈ వైసీపీ ప్రభుత్వం బీసీలకు మేమే చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసింది ఏమీ లేదు ...56 కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి వారికి కనీస సౌకర్యం కూడా కల్పించలేని ఈ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేసినట్లు అవుతుందా అని నేను అడుగుతున్నా... బీసీ కార్మికులకు సంక్షేమ పథకాల రద్దుచేసి, చేనేత కార్మికులకు రుణాలను రద్దుచేసి చేతివృత్తుల వారికి బ్యాంకు రుణాలు ఇవ్వడం కూడా మానేసిన ఈ వైసీపీ ప్రభుత్వాన్ని బీసీ సోదరులకు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య ,సోదరబోయిన ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, పరసా సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, కట్ట మునేశ్వరరావు, గోపి నాగబాబు, ఎంపీటీసీ సభ్యురాలు గంజాల చింతలమ్మ, వాకా శ్రీనివాసరావు, బొర్రా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

మహారాజశ్రీ విజయవాడ నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No : 476/2021 In
O.S. No : 2250/2021

Between :
Shaik Saleem, S/o Mahaboob
... Petitioner
And
1. Mallipedhi Abhishek, S/o Venkata Chandra Bhaskara Rao, Challapalli, Krishna District
... 4th Respondant

పై నెంబరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంట్ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **02-02-2024వ** తేదీకి మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆ రోజు **ఉదయం గం॥10-30 ని॥లకు** పై కోర్టుకు హాజరై ఆక్షేపణలున్నచో తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయమైనది.

D.Siva Sankar, U.Anil Babu
Advocates, Vijayawada
Cell : 9494769125, 9866755793

విజయవాడ: తేది : 02-01-2024

మహారాజశ్రీ విజయవాడ నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S. No : 2250/2021

Between :
Shaik Saleem, S/o Mahaboob
... Plaintiff
And
1. Mallipedhi Abhishek, S/o Venkata Chandra Bhaskara Rao, Challapalli, Krishna District
... 4th Defendant

పై నెంబరు దావాలో 4వ డిఫెండెంట్ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **02-02-2024వ** తేదీకి మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆ రోజు **ఉదయం గం॥10-30 ని॥లకు** పై కోర్టుకు హాజరై ఆక్షేపణలున్నచో తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయమైనది.

D.Siva Sankar, U.Anil Babu
Advocates, Vijayawada
Cell : 9494769125, 9866755793

విజయవాడ: తేది : 02-01-2024

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసనలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : నియోజకవర్గ కేంద్రమైన పామర్రు సెంటర్లో అంగనవాడి కార్యకర్తలు, వర్కర్ల నిరసన సమ్మేలో భాగంగా రిలే నిరాహార దీక్ష శనివారానికి 33 వ రోజుకు చేరిందని అంగనవాడి కార్యకర్తల కృష్ణాజిల్లా ఉపాధ్యక్షురాలు కొడాలి ఉమారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఉమారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా ఇబ్బంది పెట్టినప్పటికీ తమ డిమాండ్ల సాధన కోసం వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి నియోజకవర్గ నాయకురాలులు పద్మజారత్నశ్రీ, లక్ష్మీ రాజేశ్వరి, ఊర్మిళ, పెదపారుపూడి మండల శాఖ అధ్యక్షురాలు జ్యోతి, వాణి, తదితరులు పాల్గొన్నారు.

అండర్-17 కబడ్డీ పోటీల విజేతలు

విశాలాంధ్ర-కూచిపూడి : గొట్టిపాటి సాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొవ్వ మండలం. కూచిపూడి.. పెదపూడి గ్రామాల పరిధిలో గల పెడసెనగల్లురోడ్డులోని జిమ్ ప్రాంగణంలోఫ్లైడ్లైట్ల వెలుగులో మూడు రోజులుగా లీగ్.పద్ధతిననిర్వహించిన అండర్ 17 బాలబాలికల ఇన్విటేషన్ గ్రామీణ క్రీడైన కబడ్డీ టోర్నమెంట్ లో మొదటి స్థానంలో నిలిచిన అవనిగడ్డ ప్రభుత్వ పాఠశాల (బాలురు), తలగడదీవి జడ్పీ హైస్కూల్ (బాలికలు) 12 వేల రూపాయల నగదు బహుమతులను జట్లుకైవసం చేసుకున్నాయి. దీనితోపాటు ఆ పాఠశాలకు షీల్డ్, విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిగత మెడల్స్, ప్రశ్నించ పత్రాలను అందుకున్నారు. విజేతలకు, క్రీడాకారులకు నగదు బహుమతులను, జ్ఞాపికలను, మెడల్స్ శనివారం రాత్రి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ వేడుకలలో పాల్గొన్న సినీ హీరో సంపూర్ణేష్ బాబు, పామర్రు సి. ఐ. ఎం. సుభాకర్, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గొట్టిపాటి సాయి అందజేశారు. అలాగే రెండవ స్థానంలో నిలిచిన మొవ్వ (బాలురు), అవనిగడ్డ ప్రభుత్వ పాఠశాల(బాలికలు)జట్లు, మూడవ స్థానంలో నాగాయలంక (బాలురు), మొవ్వ (బాలికలు), నాలుగవ స్థానంలో మల్లవోలు (బాలురు) నాగాయలంక (బాలికలు), ఐదవ స్థానంలో తలగడదీవి (బాలురు), అల్లూరు (బాలికలు) ఆరవ స్థానంలో బాల బాలికల విభాగంలో కోసూరు హై స్కూల్ నిలిచిన క్రీడాకారులకు నగదు బహుమతులతో పాటు మెమోంటోలను ప్రశంసాపత్రాలను మెడల్స్అంద చేశారు. అలాగే వివిధప్రాంతాల నుంచి తరలివచ్చిన పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్స్, పీఈటీలను శాలువాలతో జ్ఞాపకాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి ఎస్సై డి సందీప్, చిమటా రాఘవేంద్రరావు, రాజులపాటి మురళితదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

బరులు రెడీ!

- విజయవాడకు నలువైపులా కోడి పందేలకు సర్వం సిద్ధం

- నేటి ఉదయం నుంచే పందేలకు భారీ ఏర్పాట్లు - పట్టించుకోని పోలీసులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): సంక్రాంతి సంప్రదాయం పేరిట విజయవాడ నగరానికి నలువైపులా కోడి పందేల నిర్వహణకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఆదివారం భోగి పండుగ రోజు ఉదయం నుంచే కోడి పందేలు నిర్వహించేందుకు పెద్ద ఎత్తున బరులు సిద్ధం చేశారు. పోలీసులతో ముందుగానే ఒప్పందం చేసుకుని బరుక వద్ద సకల సదుపాయాలు కల్పిస్తున్నారు. బరుల చుట్టూ పటిష్టమైన కంచె ఏర్పాటు చేశారు. అదేవిధంగా బరుల వద్ద మద్యం, బిర్యానీ, బడ్డీ స్టాళ్లకు వేలంపాటలు నిర్వహించారు. పేకాట, లోనా బయట, గుండాట, కాయ్ రాజా కాయ్ వంటి జూదాల నిర్వహణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వాటికీ వేలంపాటలు నిర్వహించారు. ముఖ్యంగా పశ్చిమ ఇబ్రహీంపట్నం, తుమ్మలపాలెం, భవానీపురం, అంబాపురం, కొత్తూరు తాడేపల్లి, పాముల కాలువ ప్రాంతాల్లో భారి ఎత్తున కోడి పందేలకు బరులు సిద్ధం చేశారు. నున్నలో కోడి పందేలకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని తెలిసింది. పటమట పోలీసు స్టేషను పరిధిలోని రామలింగేశ్వర నగర్ లో కోడిపందేల బరుల ఏర్పాటుపై శనివారం సాయంత్రం వరకు పోలీసులతో చర్చలు జరుగుతున్నాయి. ఇక్కడ కూడా పోలీసులు అనధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇస్తారని రాత్రికి ఏర్పాట్లు పూర్తి చేసి సోమవారం ఉదయం నుంచే కోడి పందేలు, జూదాల నిర్వహిస్తామని నిర్వాహకులు చెబుతున్నట్లు సమాచారం.

వధువు గదికి రూ.5 లక్షలు విరాళం

విశాలాంధ్ర-గంపలగూడెం: పెనుగోలను శివారులో ఉన్న మిట్టగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కళ్యాణ మండపంలో నిర్మిస్తున్న వధువు గదికి పలువురు భక్తులు శనివారం రూ.5 లక్షలు దేవాలయ చైర్మన్ జొన్నల ప్రతాపరెడ్డికి అందజేశారు. విరాళం అందజేసిన భక్తులు మోటకట్ల వీరారెడ్డి, ధర్మపత్ని సీతారావమ్మ, మనుమడు శ్రీధర్ రెడ్డి ధర్మపత్ని రాధిక, ధీరజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కీసర టోల్‌గేట్ వద్ద వాహనాల రద్దీ

విశాలాంధ్ర-కంచికచర్ల: సంక్రాంతి పండగ పురస్కరించుకొని ఇతర రాష్ట్రాల నుండి ముఖ్యంగా హైదరాబాదు నుండి విజయవాడకు వస్తున్న ఆంధ్రుల వాహనాలతో కేసర్ టోల్గేట్ వద్ద విపరీతంగా ట్రాఫిక్ చోటు చేసుకుంది. ఈ విషయమై సీఐ నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో వాహనాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నారు. వేగం వద్దు నిదానమే ముద్దు. ముందు వెళ్లే వాహనంతో పాటు పోటీపడి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు. సంక్రాంతి వేడుకలు కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలి.అధిక వేగం కారణంగా కుటుంబాలలో విషాదం నింపవద్దని ఆయన వాహనదారులకు తెలియజేస్తున్నారు. వాహనాలు నడిపేటప్పుడు కుటుంబ సభ్యులను గుర్తు ఉంచుకొని నిదానంగా నడపాలని సూచించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ(తిరువూరు) : అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన ఉద్యమానికి ఏఐటీయూసీ తెలంగాణకు చెందిన నాయకులు మద్దతు ప్రకటించారు. అంగన్‌వాడీ నిరవధిక సమ్మె 33వ రోజు శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా తిరువూరు తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన శిబిరంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన జనరల్ సెక్రెటరీ తోట.రామాంజనేయులు, మధిర నాయకులు వి. ఆనంద్‌రావు ముఖ్య అతిథులుగా పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఉద్యమాన్ని ఉద్దేశించి తోట రామాంజనేయులు మాట్లాడుతూ గత 33 రోజులుగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా లక్షా ఆరువేల మంది ధర్నాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చే జీతం కన్నా వెయ్యి రూపాయలు అధికంగా ఇస్తామని చెప్పిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయలేదన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్‌కి కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఐదు లక్షల గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంపూర్ణ పోషణ మెనూ రేట్లు పెంచాలని, ప్రమోషన్ల విషయంలో ఏ రాజకీయ పార్టీ కూడా జోక్యం చేసుకోకూడదన్నారు. సీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 27 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీతక్క తెలంగాణలో ఉన్న 3,989 మినీ అంగన్వాడీ కేంద్రాలను మెగా అంగన్‌వాడీ కేంద్రాలుగా చేస్తూ సంతకం చేశారని తెలిపారు. రూ. 7,500 ఉన్న అంగన్‌వాడీ ఆయాల జీతాన్ని రూ.13,500 చేశారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్లకు ఆయాలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. పక్కనున్న తెలంగాణ రాష్ట్రాన్ని చూసి బుద్ధి తెచ్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఒకపక్క రాష్ట్రంలో నోటి దాకా వచ్చిన పంటలు కరువు, తుపాన్‌తో రైతు పంట నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు ఉద్యమాలు చేస్తుంటే రాష్ట్ర సమస్యలను విస్మరించి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ' ఆడుదాం ఆంధ్ర..' అనే కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటన్నారు. 2017 నుంచి ఇవ్వాల్సి టీఏ బిల్లులు ఇతర అలవెన్సులు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల డిమాండ్లను నెరవేర్చకపోతే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఎస్మా చట్టాన్ని ప్రయోగించి అంగన్‌వాడీలను బెదిరించాలని చూస్తే, 66 లక్షల ఎర్రదండు కదిలి వస్తుందని జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సంఘీభావానికి ఏఐటీయూసీ తిరువూరు నియోజకవర్గ నాయకులు ఎస్.కె మీరా కార్పెంటర్, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎస్కే సుభాని పాల్గొన్నారు.

26న లౌకికకవనం

- కవులు, గాయకులకు సాహితీ ప్రవంతి ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ : మతతత్వ నిరంకుశ ధోరణులను నిరసిస్తూ సాహితీప్రవంతి అధ్వర్యంలో ఈ నెల 26వ తేది రిపబ్లిక్ డే సందర్భంగా లౌకిక కవనం నిర్వహించనున్నట్లు సాహితీ ప్రవంతి అధ్యక్షులు కెంగార మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని ఎంబీ భవన్‌లో ఉదయం.10.00 నుండి సా. 5.00వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, లౌకిక విలువలను ప్రతిఫలించే, ప్రభోధించే కవితలను పాటలను వినిపించేందుకు కవి, గాయకులకు అహ్వానం పలుతున్నట్లు పేర్కొన్నారు. ఈ లౌకిక కవనానికి ముఖ్య అతిథిగా సీనియర్ ఐఏఎస్ అధికారి స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఏఎండి ఇంతియాజ్, గౌరవ అతిథిగా ఐవీ రావు ప్రముఖ కవులు ఖాదర్ మోహిద్దీన్, గుంటూరు లక్ష్మీనరసయ్య, చల్లపల్లి స్వరూపరాణి, మందరపు హైమావతిలు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ లౌకికకవనంలో పాల్గొనేవారు తమపేర్లు నమోదు చేసుకోలన్నారు. మరిన్ని వివరాలకు 9493375447, 9490099059 కు సంప్రదించాలని కోరారు.

దేవాదాయ భూముల ఆక్రమణల తొలగింపు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ రూరల్ మండలం నున్నలోని శ్రీరామలింగేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి చెందిన ఆక్రమణకు గురైన దేవదాయ, ధర్మదాయశాఖకు చెందిన భూమిని ఎండోమెంట్ శాఖ అధికారులు శనివారం రక్షించారు. కొన్ని నెలల క్రితం గుర్తుతెలియని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా ఆక్రమించారు. ఆక్రమణ గురించి తెలుసుకున్న ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎన్ అరుణ తదుపరి చర్యల కోసం ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆర్ఎస్.నెం.643లోని వ్యవసాయ భూమిలో కొంత భాగాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారి ఒకరు ఆక్రమించుకున్నారన్నారు. ఈ ఈనాం భూమిని అర్చకుల (వారసత్వం)కి అసైన్ చేశారని శనివారం ఇఓ అరుణ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. కనగాల రామకృష్ణారావు కుటుంబ సభ్యుల జీవనోపాధితో పాటు శ్రీరామలింగేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి సేవ చేసేందుకు సుమారు 8 ఎకరాల భూమిని శాఖ కేటాయించిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల 10 సెంట్ల ఎండోమెంట్ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని రియల్ ఎస్టేట్ వెంచర్‌లోకి ప్రవేశించేందుకు ఆ భూమిలో రోడ్డును ఏర్పాటు చేసుకున్నారు. అయితే, ఈ విషయాన్ని ఎవరూ డిపార్ట్‌మెంట్‌కు తెలియజేయలేదని ఆమె తెలిపారు. ఎండోమెంట్ భూమి ఆక్రమణపై కొందరు స్థానికులు శాఖకు సమాచారం అందించారని ఆమె తెలిపారు. అనంతరం అర్చకులతోపాటు ఆక్రమణకు గురైన భూమిని పరిశీలించగా సుమారు 10 సెంట్ల భూమి ఆక్రమణకు గురై రోడ్డును ఏర్పాటు చేసినట్లు గుర్తించినట్లు ఆమె తెలిపారు. వెంటనే ఇదే విషయంపై నున్న రూరల్ పోలీస్ స్టేషన్‌లో భూ ఆక్రమణలపై ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. అనంతరం శనివారం అర్చకులు, ఇతర వ్యక్తుల సమక్షంలో ఆ శాఖ అధికారులు జేసీబీతో ఆక్రమణకు గురైన రోడ్డును తొలగించి అందులోని గ్రావెల్‌ను ట్రాక్టర్ల ద్వారా తరలించినట్లు ఈఓ అరుణ వివరించారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య అర్చకుడు కనగాల రామకృష్ణారావు, అర్చకులు మామిళ్లపల్లి ఫణికుమార్, దత్తు, రాము, దేవదాయశాఖ గుమస్తా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సహకార సమితి గిడ్డంగి ప్రారంభం

విశాలాంధ్ర-ఎ కొండూరు : మండలంలోని మాధవరం గ్రామపంచాయతీ పరిధిలో గల నూతన వ్యవసాయ గిడ్డంగి భవనాన్ని ఉమ్మడి కృష్ణాజిల్లా చైర్ పర్సన్ సహకార కేంద్ర బ్యాంక్ శ్రీమతి తాతినేని పద్మావతి రూ 27 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన శనివారం భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి తన వంతు కృషిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారని వ్యవసాయ సహకార సంఘ సమితి ద్వారా ఎన్నో విధాల సంస్కరణలను తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు జడ్పీటిసి అధ్యక్షులు భూక్య గనియ సర్పంచ్ కుక్కల సీతమ్మ వైకుంఠరావు మాధవరం సహకార సమితి అధ్యక్షులు వెలగలేటి రామకృష్ణారావు గొల్లమందల పిఏసిఎస్ చైర్మన్ పాలెం ఆంజనేయులు చీమలపాడు పిఏసిఎస్అధ్యక్షులు గుర్రాల వెంకట్రావు వివిధ గ్రామాలకు చెందిన పిఏసిఎస్ అధ్యక్షులు గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో నేడు ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు సుజనా ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. స్థానిక సెయింట్‌థెరిస్సా బాలికోన్నత పాఠశాలలో ఉదయం 9.30గంటల నుండి ఈ పోటీలు ఆరంభమవుతాయన్నారు. పోటీల్లో విజేతలకు పెద్దఎత్తున నగదు బహుమతులు, పాల్గొన్నవారికి ప్రోత్సాహిక బహుమతులు అందించనున్నట్లు వారు వివరించారు. ఆసక్తి గల మహిళలంతా ఇందుకు సంబంధించిన ఇతర వివరాలకు ఫౌండేషన్ స్థానిక నిర్వాహకుడు గుత్తా శివసుబ్రహ్మణ్యంను సంప్రదించాలని వారు సూచించారు.

సంక్రాంతి కానుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సంక్రాంతి పండుగ సందర్భంగా 5000 మంది పేదలకు 15 రకాల నిత్యవసర సరుకులతో కూడిన కిట్లను జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) అందజేశారు. శనివారం భవానిపురంలోని మసీదే రజా దగ్గర ఏర్పాటు చేసిన భారీ కార్యక్రమంలో ఆయన ఈ సరుకులను పేదలకు ఒక క్రమ పద్ధతిలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గయాసుద్దీన్ మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం తాను ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా హిందువులకు సంక్రాంతి కానుక, ముస్లింలకు రంజాన్ తోఫా, క్రిస్టియన్లకు క్రిస్మస్ కానుకలను వరుసగా అందజేస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట కోసం ఎన్ని ప్రయాసలకైనా ఓర్చి ఈ కానుకలను అందజేస్తున్నట్లు ఐజా వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు, విజయవాడ నగర ప్రజానీకానికి ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, ఐజా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు. ఐజా అందజేస్తున్న సంక్రాంతి కానుకను తీసుకునేందుకు ప్రజలు తరలి రావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భవానిపురం పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

టీడీపీతోనే బీసీలకు భవిష్యత్తు : సౌమ్య

విశాలాంధ్ర-వీరులపాడు : శ్రమతోనే ప్రగతి సాధ్యమని నమ్మి బీసీల ఎదుగుదలే పార్టీ భావజాలంలో భాగంగా చేసుకుని గత 40 ఏళ్లుగా పనిచేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని కేశినేని ట్రస్ట్ చైర్మన్ కేశినేని శివనాథ్ (చిన్ని), నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లు అన్నారు.వీరులపాడు మండలం పొన్నవరం గ్రామము నందు "జయహో బీసీ" కార్యక్రమాన్ని శనివారం మండల తెలుగుదేశం పార్టీ నిర్వహించినది. ఈ సందర్భంగా 75,760 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన బీసి ద్రోహి జగన్ రెడ్డి అని,ఆదరణ లాంటి 30 పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేసి రిజర్వేషన్లు 34% నుండి 24% తగ్గించి బీసీలకు 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేసిన ఘనత ప్రభుత్వం వైకాపా ప్రభుత్వానిదని ఆమె విమర్శించారు. సౌమ్య మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని తేదేపా కార్యకర్తలకు ఆమె సూచించారు.కేశినేని చిన్ని మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లలో 70 వేలకు పైగా బీసీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయలేదని, "భవిష్యత్తుకు గ్యారెంటీ" లో భాగంగా దేశంలోనే మొదటిసారిగా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలవాలని నిశ్చయించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి,మండల తెదేపా అధ్యక్షులు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్,ఎక్స్ వైజ్ ఎంపీపీ తమ్మిశెట్టి వీరబాబు, మండల తెదేపా బీసీ సెల్ పరిశీలకులు చిట్టిబాబు,మధు బాబు , వీరులపాడు మండల తెదేపా, జనసేన బీసీ సెల్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక సంక్రాంతి

జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ఢిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ : సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగ ప్రతి లోగిలికి శోభను తెచ్చే పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ. పల్లె పండుగ. రైతుల పండుగ.. ఉపాధి కోసం ఎక్కడెక్కడికో వెళ్లిన జిల్లా ప్రజలు తమ స్వగ్రామాలకు ఆటవిడుపుగా వచ్చి తమ కుటుంబ, సాంస్కృతిక మూలాలకు విలువనిచ్చే పెద్ద పండుగ అని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ ఢిల్లీ రావు శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలు.. రంగ వల్లులు.. హరిదాసుల కీర్తనలు.. గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, పైరు పచ్చల కళకళలు... రైతు లోగిళ్ళలో ధాన్యం రాశులు.. పిండి వంటల ఘుమఘుమలు.. బంధు మిత్రుల సందళ్ళతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతిని జిల్లాలోని ప్రతి ఇల్లు ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం జిల్లాలోని ప్రతి ఇంటికి అందించడం కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. జిల్లాలోని ప్రతి ప్రాంతంలోనూ, ప్రతి మారుమూల పల్లెలోనూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని, ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం అన్నారు. జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారులు, ఉద్యోగులు, ప్రజలు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పండుగ జరుపుకోవాలని ఢిల్లీరావు శుభాకాంక్షలు అందజేశారు.

దుర్గాపురంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ దుర్గాపురంలోని బి ఆర్ టి ఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు జరిగాయి. పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా వాకర్స్ క్లబ్ గవర్నర్ చిన్నం రామకృష్ణ, ,కేబినెట్ కార్యదర్శి బొప్ప న గాంధీ, ,కోశాధికారి మురళి కృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భముగా రామ కృష్ణ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు లో చురుకుగా పాల్గొంటున్న బి ఆర్ టి ఎస్ క్లబ్ నిర్వాహకులను అభినందించారు,కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు వాకర్ డాక్టర్ బ్రహ్మాదేశం వసంత కుమార్, కార్యదర్శి కొండా య గుంట రాము, కోశాధికారి గుర్రం ఏడు కొండలు,పసుపులేటి రమేష్,నాగ మల్లిక,షఫీ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదు వెంకట కృష్ణారావు,పుల్లా రెడ్డి,ఆంజనేయ రాజు,రాష్ట్ర బి సి నాయకులు వి, గో కర్నేస్వర రావు ,రహీమా,నరసమ్మ తదితరులు పాల్గొన్నారు,

పొటేళ్ల పందేలు ప్రారంభం

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండలంలోని గండేపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిటాల రామకోటేశ్వరరావు, నల్లిబోయిన తిరుమల రావు ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాటు పొట్టేళ్ల పందాలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లు శనివారం ప్రారంభించారు.అనంతరం గ్రామస్తులతో కలిసి కొద్దిసేపు పొట్టేళ్ల పందాలను వీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు, తెలుగుదనం ఉట్టిపడే పండుగని ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ వాతావరణం లో ఆహ్లాదకరమైన పోటీలను జరుపుకోవాలని, ఎటువంటి హింస లేకుండా పొట్టేళ్ల పందాలు జరగాలన్నారు. సంక్రాంతి పండుగ అనగానే ఎటు చూసినా బంధువులు, మిత్రులతో ప్రతి ఇల్లు కళకళాడుతుందని ప్రతి ఇంటి ముంగిట మహిళలు రంగవల్లుతో అందంగా అలంకరిస్తారని.. హరిదాసుల కీర్తనలతో వీధులు పండగ వాతావరణాన్ని సంతరించు కుంటాయన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేబీఎన్‌లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పాతబస్తీలోని కాకరపర్తి భావనారాయణ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు సందడిగా జరిగాయి. రెండు రోజుల పాటు జరిగిన వేడుకల్లో విద్యార్థినులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. రెండో రోజు వేడుకలను కళాశాల పాలకవర్గ కోశాధికారి అన్నం రామకృష్ణారావు ప్రారంభించారు. కళాశాల ఉమెన్స్ స్టడ్ సెంటర్, ఇన్నర్‌వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సందడిగా నిర్వహించారు. తొలుత చిన్నారులకు భోగి పండ్లు పోసి అందరూ ఆశీస్సులందించారు. అదేవిధంగా పండితులు సైతం వేద ఆశీస్సులను అందించారు. అక్కడి నుంచి గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. బసవన్నలతో గంగిరెద్దుల కళాకారులు తమ వాయిద్యాలతో పాటలు పాడుతూ వాటితో పలు ఆటలు ఆడించారు. హరిదాసు సందడి చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు భోగి మంటలను వెలిగించారు. విద్యార్థినులు కోలాట విన్యాసాలతో ఆకట్టుకున్నారు. అలాగే భోగిమంటల వద్ద సందడి చేశారు. అదేవిధంగా సంప్రదాయ వస్త్రధారణ పోటీల్లో విద్యార్థినులు హల్‌చల్ చేశారు. కార్యక్రమాలను స్టడీ సెంటర్ కన్వీనర్ వీ శైలజ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఇన్నర్‌వీల్ క్లబ్ కన్వీనర్లు కరీంబీర్‌కౌర్, శ్రీదేవిత తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫ్‌కు కార్పొరేటర్ల సన్మానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ ఆసిఫ్‌కు నియోజక వర్గ కార్పొరేటర్ల సన్మానిం చారు. శనివారం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ కార్యాల యంలో ఈ కార్యక్రమం జరిగింది. వెల్లంపల్లి శ్రీనివాస్ కార్పొరేటర్లతో సమావేశం అయ్యారు. అనంతరం ఆసిఫ్‌కు మద్దతు ఇవ్వాలని సూచనలు చేశారు. దీంతో డివిజన్‌లోని వైసీపీ కార్పొరేటర్లు ఆసిఫ్‌కు సన్మా నించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బుల్లా విజయ్‌కు మార్, పుణ్యశీల, చైనత్యరెడ్డి, నరేంద్ర, మురుపిళ్ళ రాజేష్, అప్పాజీ, ఆంజనేయ రెడ్డి, చలపతి రావు, వైసీపీ నేతలు రాయన నరేంద్ర, మైలవరపు దుర్గారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **M.NAGA LAXMI** (Old name) **W/o M.PREM KUMAR** resident of D. No. 21-9/3-23/2, 3rd line, Madhura Nagar, Pasuputhota, Vijayawada Urban, NTR District. A.P. I have Changed my name as **MATHUKUMALLI NAGA LAKSHMI** (New name) **W/o MATHUKUMALLI PREM KUMAR.** Henceforth my name is **MATHUKUMALLI NAGA LAKSHMI** (New name) **W/o MATHUKUMALLI PREM KUMAR.**

కార్యకర్తలే కొండంత అండ : ఉప్పాల రాము

విశాలాంధ్ర-పెడన : పెడన నియోజకవర్గంలో కార్యకర్తలే నాకు కొండంత అండని పెడన నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఉప్పాల రాము అన్నారు. ఈ మేరకు పట్టణంలో వైఎస్ఆర్సిపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కృష్ణాజిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల. హారిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పెడన మున్సిపాలిటీ, పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలంలోని కార్యకర్తలు దిగువ శ్రేణి నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనటంతో కార్యాలయం కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా ఉప్పాల రాము మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తన విజయానికి కార్యకర్తలందరూ నన్ను మీ కుటుంబ సభ్యుడిగా భావించి సహకరించాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో దాదాపు 13 ఏళ్లుగా పార్టీకి కార్యకర్తల అండతో ఎనలేని సేవలు చేశామని అన్నారు. కష్టం విలువ తెలిసిన వాడినని రానున్న ఎన్నికల్లో గెలిచిన వెంటనే కార్యకర్తలకు భరోసాగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గరికపాటి చారుమతి, పెడన మండల ఎంపీపీ రాజులపాటి వాణి, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదనరావు, మండల వైసీపీ అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

గూగుల్ సపోర్ట్ తో టాలెంట్స్ప్రింట్ 'మహిళా ఇంజనీర్స్' ప్రోగ్రామ్ ప్రారంభం

- విద్యార్థులకు పూర్తి స్కాలర్షిప్, రివార్డింగ్ క్యాష్ స్కాలర్షిప్
- అర్హులైన మొదటి సంవత్సరం మహిళా ఇంజనీరింగ్ విద్యార్థుల నుంచి దరఖాస్తులు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : టాలెంట్స్ప్రింట్ నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తూ టాలెంట్స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ (డబ్ల్యుఈ) ప్రోగ్రామ్‌లోని ఆరో ఎడిషన్ ను ప్రారంభించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ సామాజిక, ఆర్థిక నేపథ్యాలు గల మొదటి సంవత్సరం చదువుతున్న మహిళా ఇంజనీరింగ్ విద్యార్థులకు 200 సీట్లను అందిస్తోందన్నారు. ఈ ప్రోగ్రామ్ లో చేరే విద్యార్థులకు వంద శాతం స్కాలర్షిప్ అవకాశం ఉందన్నారు. గూగుల్ ప్రారంభమైనప్పటి నుంచి ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గూగుల్ వీపీ, జీఎం శివ వెంకటరామన్ మాట్లాడుతూ గతంలో కంటే ఇప్పుడు ప్రాతినిధ్య సాంకేతిక పర్యావరణ వ్యవస్థ ముఖ్యమైనదన్నారు. ఎందుకంటే, ప్రజలు తమ అనుభవాలు, ఆవిష్కరణలు, పురోగతి ద్వారా ఎక్కువగా ప్రభావితమవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా టాలెంట్స్ప్రింట్ వ్యవస్థాపక సీఈవో, ఎండీ డాక్టర్ శాంతను పాల్ మాట్లాడుతూ టాలెంట్స్ప్రింట్‌లో విద్య తాలూకా శక్తిని విశ్వసిస్తున్నామని తెలిపారు. ఔత్సాహిక మహిళా ఇంజనీర్లకు అవసరమైన వనరులు, . టాలెంట్ స్ప్రింట్, గూగుల్ మార్గదర్శకత్వంలోని ఈ విద్యార్థులు గ్లోబల్ హ్యాకథాన్‌లలో కూడా పాల్గొన్నారని తెలిపారు. అగ్రశ్రేణి సాంకేతిక సంస్థలలో ఇంటర్న్‌షిప్‌లు, అగ్ర విశ్వవిద్యాలయాలలో మాస్టర్స్ ప్రోగ్రామ్‌లను అభ్యసించారన్నారు. దరఖాస్తు చేయడానికి చివరి తేదీ జనవరి 18 వ తేది అన్నారు. ఈ ప్రోగ్రామ్ గురించి మరింత సమాచారం కోసం (we.talentsprint.com) సందర్శించాలన్నారు. మరిన్ని వివరాల కోసం (9963980259/9959154371) సంప్రదించాలన్నారు.

కియా నుంచి అధునాతన కాంపాక్ట్ ఎస్యూ

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : భారతదేశపు అగ్రగామి ప్రీమియం కార్మేకర్ కియా, దాని అత్యంత ప్రీమియం కాంపాక్ట్ ఎస్యూ న్యూ సోనెట్ను దేశవ్యాప్తంగా 7.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక ప్రారంభ ధరతో పరిచయం చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కియా ఇండియా చీఫ్ సేల్స్ అండ్ బిజినెస్ స్ట్రాటజీ ఆఫీసర్ మిస్టర్. మ్యూంగ్ "సిక్ సోహ్నా మాట్లాడుతూ, 'మేము మరోసారి కాంపాక్ట్ ఎస్యూ సెగ్మెంట్ను కొత్త సోనెట్ను పరిచయం చేయడం ద్వారా ప్రీమియమ్ చేస్తున్నామన్నారు. ఇందులో 10 స్వయంప్రతిపత్త ఫీచర్లతో అత్యుత్తమ అడాస్ బలమైన 15 హై-సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయనీ, ఈ వాహనం 70కి పైగా కనెక్ట్ చేయబడిన కార్ ఫీచర్లను కలిగి ఉందన్నారు. డిసెంబర్ 2023లో ఆవిష్కరించబడింది, యొక్క రెండవ అత్యధికంగా అమ్ముడైన ఆవిష్కరణ యొక్క ఈ తాజా పునరావృతం 25 భద్రతా లక్షణాలను కలిగి ఉందనీ వివారించారు. సెగ్మెంట్ లో అత్యంత కనెక్ట్ చేయబడిన కారుగా గర్వంగా నిలుస్తుంది, ఆనందించే హింగ్లీష్ కమాండ్లు, సరౌండ్ వ్యూ మానిటర్ వంటి ఫ్యూచరిస్టిక్ ఫీచర్లను కలిగి, ఉత్తమమైన కాంపాక్ట్ ఎస్యూ డ్రైవింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడ్డాయన్నారు.

రాకేష్‌శర్మ 75వ జన్మదినం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): భారతీయ అంతరిక్ష మొదటి యోమోగామి, రాకేష్ శర్మ 75వ జన్మదినోత్సవము స్థానిక కేఎల్ రావు నగర్, రాకేష్ పబ్లిక్ స్కూల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ అధినేత డాక్టర్ ఎన్ వి రావు స్థానిక పేద మహిళలకు వంద మందికి చీరలను, విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎన్ వి రావ్ మాట్లాడుతూ మన దేశ మొదటి అంతరిక్షయోమోగామి, ఆనాటి సాంకేతి పరిజ్ఞానానికి చిహ్నామన్నారు. కాబట్టి వారి పేరు మీద రాకేష్ పబ్లిక్ స్కూల్ స్థాపించి 38 సంవత్సరాలుగా ఈ ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థులకు, ఉత్తమ విద్యను అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం వారు చంద్రయాన్ ప్రోగ్రామ్ నందు ఇస్రో తో కలిసి పని చేస్తున్నారని తెలిపారు. రేణుకా దేవి మాట్లాడుతూ రాకేష్ శర్మ నిరాడంబరమైన విలువలతో కూడిన మంచి మనిషని, అటువంటి మహానుభావంతో అనేకసార్లు మాట్లాడడం జరిగిందని, వారు ఎల్లప్పుడూ విద్యార్థుల బాగోగులను అడిగి తెలుసుకుంటారని అన్నారు. ఉపాధ్యాయులు అందరూ 'లాంగ్ లీవ్ రాకేష్ శర్మ' అని నినాదాలతో వారిని ఆశీర్వదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశ్వరి, మహారాజ్, మమత, షకీలా, ధనలక్ష్మి, చాముండేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనసేనపార్టీ అధ్యక్షులు కొణిదల పవన్‌కళ్యాన్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రెడ్డిగూడెం మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు అధ్యక్షతన మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి అక్కల రామ్మోహన్‌రావు, కృష్ణ పెన్నా జిల్లాల రిజనల్ కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి లక్ష్మీ, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు విజయ్‌బాబు, జనసేన పార్టీ నాయకులు పాములపాటి సుందరరామిరెడ్డి మరియు జిల్లా నాయకులు పర్యవేక్షణలో శనివారం నాడు మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన అక్కల రామ్మోహన్‌రావు మాట్లాడుతూ సంక్రాంతి అంటే హింస కాదు కోడిపందాలు, జూదాలు కాదనిరైతులు చేతికి పంట వచ్చి ఎంతో ఆహ్లాదకరంగా ఇంటిని అలంకరించుకుని కుటుంబసభ్యులు మరియు కొత్త అల్లుళ్ళు చుట్టాలతో ఆనందంగా జరుకునే పండుగ అని అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు చెరుకుమల్లి సురేష్, మణికంఠ, రామకృష్ణ, సీతారామయ్య, పరమేశ్వరరావు, , అనంత్‌కుమార్, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

దూకుడు పెంచిన గ్రూపు సేవలు!

విశాలాంధ్ర-అవనిగడ్డ : చైల్డ్ హుడ్ గ్రూపు స్వచ్ఛంద సేవా సంస్థగా అవతరించి సేవా కార్యక్రమాలను ముమ్మరం చేసింది. చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులుగా 1981-1984 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు 4 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలపై దృష్టి సారించి సేవలందిస్తూ వచ్చారు. ఈ సందర్భంగా గత సంవత్సరం డిసెంబర్ నెలలో చైల్డ్ హుడ్ స్వచ్ఛంద సంస్థగా అవతరించి సామాజిక సేవే మా లక్ష్యంగా సేవా కార్యక్రమాలను విస్తృత పరిచారు. ఇందులో భాగంగా శనివారం ఎన్.జి.ఓస్ కార్యాలయం ఆవరణలో సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన బాడీ ప్రమాణ స్వీకారోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అవనిగడ్డ సివారు బందలాయిచెరువుకు చెందిన ఘంటా తనూజ బిటెక్ మొదటి సంవత్సరం మచిలీపట్నంలో అభ్యసిస్తుండగా బస్సు చార్జీల నిమిత్తం ఇబ్బందులు ఎదుర్కొనుండటంతో సంస్థ దృష్టికి రావడంతో 12వేల రూపాయల నగదును తనూజకు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మత్తి శ్రీనివాసరావు, డి లీలా కృష్ణ, సింహాద్రి రత్నారావులు అందచేయగా గ్రూపు సభ్యులు, తదితరులు పాల్గొని అందచేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గత 4 సంవత్సరాలుగా 25 లక్షల రూపాయల పైబడి నిర్వహించిన సేవా కార్యక్రమాలను వివరించారు. కరోనా కష్టకాలంలో సైతం మెడికల్ క్యాంప్‌లు నిర్వహించడం, శిధిలమైన అపర కర్మ శాలకు మరమత్తులు, నిరుపేద సరస్వతి పుత్రులకు ఆర్థిక సాయం, అగ్ని ప్రమాద బాధితులకు, అనారోగ్య బాధితులకు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వేసవిలో పులిగడ్డ, అవనిగడ్డ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, లంకమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల్లో పానకం పంపిణీ, ఎస్.టి. కాలనీ, ఆసుపత్రిలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలను చేయడం జరిగిందని, ఇక మీదట ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహం అందచేయడం, నిరుపేద విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సహాయం, సామాజిక కార్యక్రమాల్లో సేవా భావంతో తన వంతు సహాయం అందించడం, చేతి వృత్తుల వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, ప్రకృతి, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రతలపై అవగాహన సదస్సులు, గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు కొండవీటి తులసీరావ్, జాయింట్ సెక్రటరీ అల్లపర్తి గోపాలకృష్ణమూర్తి, ట్రెజరర్ కుందేటి రత్నాకర్, సభ్యులు మోపిదేవి శ్రీను, అన్నపరెడ్డి కృష్ణ, సామర్ల మల్లికార్జునరావు, బండె శ్రీను పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-చల్లపల్లి : తల్లిదండ్రులను, బంధువులను ఏర్పాటుచేసుకునే అవకాశం మనచేతుల్లో లేదు గానీ, మంచి స్నేహితులను... స్నేహబంధాన్ని ఏర్పాటుచేసుకునే అవకాశం మన చేతుల్లోనే ఉందని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డా. వేములపల్లి సురేష్ అన్నారు. చల్లపల్లి ఎస్సార్వైఎస్పీ హైస్కూల్లో 1985-86 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పురిటిగడ్డలో ఐవీఎం డైరెక్టర్ వేములపల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పదవ తరగతిలో పాఠాలు బోధించిన గురువులు పి.ప్రభాకరరావు, డి.జవహర్, వి.విజయలక్ష్మిలను ఘనంగా సత్కరించుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన 85 మంది పూర్వవిద్యార్థులు తరలివచ్చి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమ ఏర్పాటుకు సహకరించిన ఐవీఎం డైరెక్టర్ సురేష్. రోజా దంపతుల చేత కేక్ కట్చేయించారు. పూర్వవిద్యార్థుల మిత్రబృందం గ్రూపును ఏర్పాటుచేసిన తుటారం ప్రసాద్, పట్నాల రాజేశ్వరరావు, పిట్టి రాంబాబు, కొల్లిపర బుచ్చిబాబులను పూర్వవిద్యార్థులు అభినందించారు.

శానిటేషన్ వర్కర్లకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : సంక్రాంతిసందర్భంగా మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు కొత్త బట్టలు పంపిణీ చేసిన మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు). ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ,డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి ,వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు షేక్ సిలార్ దాదా ,మునిసిపల్ కమిషనర్ జి చంద్రయ్య,సీనియర్ నాయకులు శీలం బాబ్జి,కార్పొరేటర్లు,మున్సిపల్ సిబ్బంది మరియు శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

రైతులకు సంక్రాంతి పండగ లేకుండా చేసిన ఘనుడు జగన్ : గోపు

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : రైతుల పండుగ అయిన సంక్రాంతిని రైతులకు దూరం చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ అన్నారు. శనివారం తెలుగుదేశం మచిలీపట్నం పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి దాదాపు నెల కావస్తున్నా వారికీ వారి ఖాతాలోకి డబ్బులు జమ కాకపోవడం చాలాదారుణమని, సంక్రాంతి పండుగ అంటే రైతులు ఎంతో సంతోషంగా జరుపుకుంటారు కానీ కొన్న ధాన్యానికి ప్రభుత్వం రైతులకు డబ్బులు వేయకుంటే రైతులు ఎలా పండుగ చేసుకుంటారు? అయన ప్రశ్నించారు .అదేవిధంగా రైతులకు ఇవ్వవసిన ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేదని అన్నారు .తెలుగుదేశం పార్టీ హయాంలో వ్యవసాయ యంత్ర పనిముట్లు సబ్సిడీ లోన్ కూడా ఇచ్చి రైతులను ప్రోత్సహించింది అన్నారు .ఆనాడు ఎన్నికల్లో రైతులను ఇన్సూరెన్స్ కట్టవద్దని చెప్పి వారి తరుపున ప్రభుత్వమే కడుతుందని చెప్పి నేటికీ రైతులపై ఒక్క రూపాయి కూడా కట్టని ఘనుడు జగనని ఎద్దేవా చేసారు . ఈ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రైతుల వ్యవసాయం చేయలేరని మళ్ళీ చంద్రబాబు నాయుడు గారి హయాంలోనే రైతులు బాగుపడతారని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ ,జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు వేముల శివాజీ రైతు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్ ,పట్టణ తెలుగు రైతు అధ్యక్షులు ఆళ్ల మాధవ ,టౌన్ రైతు కార్యదర్శి బడే రమణ ,జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు గోవాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు

చిన్నారులకు భోగి పళ్లు

విశాలాంధ్ర-కూచిపూడి : రవి ప్రకాష్ సిలికాన్ ఆంధ్ర సంజీవని వైద్యాలయంలో శనివారం సాయంత్రం ఈ వైద్యాలయంలో 2023 వ సంవత్సరంలో జన్మించిన పిల్లలకు భోగి పళ్ళు పోసి, చిరు కానుకలు అందజేశారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా 2023 వ సంవత్సరంలో పుట్టిన ప్రతి చిన్నారికి భోగి పళ్ళు పోసే కార్యక్రమంలో భాగంగా 54 మందికి పోసిఆశీస్సులు అందజేశారు. పామర్రు, అవనిగడ్డ, పెనమలూరు మచిలీపట్నం, గుడివాడ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 133 మంది పిల్లలు ఈ వైద్యాలయంలో జన్మించగా 54 మంది తమ చంటి పిల్లలతో తల్లులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో రవి ప్రకాష్ సిలికాన్ ఆంధ్ర సంజీవిని వైద్యాలయం చైర్మన్ డాక్టర్ కూచిభొట్లఆనంద్, పరిపాలన అధికారి జొన్నలగడ్డ హనుమకుమార్, చింతలపూడి జ్యోతి, నిమ్మగడ్డ సత్య ప్రకాష్, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

నేడు గోదారంగనాధుల కళ్యాణం

విశాలాంధ్ర-అవనిగడ్డ : గీతామందిరంలో గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవం జరగనుంది. ఆదివారం ఉదయం 10 గంటలకు గీతామందిరం అర్చక స్వామి దివి నరసింహమూర్తి బ్రహ్మత్వంలో శ్రీ గోదారంగనాధ స్వాముల కళ్యాణ మహోత్సం నిర్వహిస్తున్నట్లు మందిర కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అవనిగడ్డ పంచాయితీ కార్యనిర్వాహణాధికారి తోట శ్రీనివాసరావు- వాణి దంపతులు కళ్యాణ కర్తలుగా శాంతి కళ్యాణ మహోత్సం నిర్వహిస్తారని అనంతరం నీరాజన మంత్ర పుష్పం, మహాదాశీర్వచనాలు, తీర్థప్రసాదాల వితరన తదితర కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసి స్వామి వారిని దర్శించి తరించాలని హరిబాబు, రాములు కోరారు.

ధనియాలపేట వార్డులో దాహం తీర్చండి

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక 30 వార్డులోని ధనియాలపేటలో గత కొన్ని రోజులుగా వార్డు ప్రజలు త్రాగునీరు లేక అనేక ఇబ్బందులకు గురివౌత్తునరని వెంటనే అధికారులు స్పందించి నీరు అందజేయాలని సామాజికవేత్త డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) కోరారు. శనివారం వార్డు ప్రజల విన్నపం మేరకు ఆర్‌కె వారియర్స్ అధ్వర్యంలో ట్యాంకర్ ద్వార త్రాగునీరు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ దనియాల పేట ప్రజలకు మంచినీరు సదుపాయం లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. మునిసిపల్ అధికారులు ఒకసారి వార్డులో పరిశీలించి నీటి సమస్యను పరిష్కరిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, గంట ఆంజనేయులు, దివిలి సురేష్, చరణ్‌తేజ్, నాగసాయి, పాల్గొన్నారు.

అయప్ప దేవస్థానం భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక బంటుమిల్లి రోడ్డులోని స్వామి అయ్యప్ప దేవస్థానంలో గత కొన్ని రోజులుగా టిడిపి నియెజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము నిర్వహిస్తున్న అన్నదానం శనివారం విజయవంతంగా ముగిశాయి. శ్రీ స్వామి అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో మండల, మకర జ్యోతి మహెూత్సవాలు ఉత్సవాల ముగింపు వేడుకల్లో దేవస్థాన అన్నదాన కమిటీ సభ్యులతో కలిసి గుడివాడ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షాదారులకు ముగింపు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో 60 రోజులపాటు, ఉత్సవాలు విజయవంతంగా ముగియడం సంతోషకరమన్నారు. నియోజకవర్గంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పార్టీ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా తాను అన్ని విధాలుగా సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొత్త వీరయ్య, టివి.సుబ్బారావు, కొల్లిపర సాయివెంకటరమణ, యక్కలీ మణిదీప్, కోన శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వినూత్న క్రీడలతో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : గుడివాడ తెలుగు దేశం పార్టీ ఇంఛార్జి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో రామన్న సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో భాగంగా గుడ్లవల్లేరు మండలంలోని పలు గ్రామాలలో సంక్రాంతి సంబరాలు వినూత్నంగా జరిగాయి. సంక్రాంతి సరదాలను నింపేందుకు మండలంలోని గ్రామాల్లో మహిళలకు, చిన్నారులకు, యువకులకు ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించామని మండల పార్టీ ప్రతినిధులు తెలిపారు. ఈ పోటీలలో సుమారు మూడు వేల మంది పాల్గొనగా, బహుమతులుగా నిత్యావసర సరుకులను అందించారు.ప్రజల అవసరాలకు తగినట్లుగా వినూత్నంగా ఆలోచించి వారిలో సంతోషాలను నింపడమేగాక, యువకుల దృష్టి జూదాలవైపు మరలకుండా చేసిన వెనిగండ్ల రాముకు మహిళలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని ప్రతినిధులు పేర్కొన్నారు.

శ్రీ సాయి విధ్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరులోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు జరిగాయి. రంగవల్లుల పోటీలు, భోగిమంటలు, పిల్లలకు భోగిపళ్ళు, తెలుగు సంస్కృతి నృత్యాలు, ఆట పాటలతో సరదాగా జరిగాయి. అదేవిధంగా పాఠశాల విద్యార్థులు తెలుగు సంస్కృతి మరియు సంక్రాంతి సంప్రదాయ దుస్తులు, హరిదాసులు, గంగిరెద్దులవారి వేషధారణ, అభినయంతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యానికేతన్ అధినేత సింగంశెట్టి ఆదినారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు జాతి ఔన్నత్యాన్ని, సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి భావి పౌరునిమీద వుందన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు, పెద్దలను గౌరవిస్తూ వారి ఆశీర్వచనములను పొందుకుంటూ, ప్రతి ఒక్కరికీ మేలు చేకూర్చే, అందరినీ ఆనందింపచేసే గొప్ప ప్రయోజకులుగా ఎదిగి విద్యార్థులంతా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిలు బేబి సరోజిని, సువర్ణ, శ్రీలత, వనజ, తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

పశుగ్రాసం బంగారమాయే ...

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమలో పశుగ్రాసం బంగారం అయ్యింది. ఈ ఖరీఫ్ సీజన్ చివరిలో మించాగ్ తుఫాన్ కారణంగా పంట పొలాలు నేలవాలుగా పడిపోవడంతో వ్యవసాయ పనులు యాంత్రికరణపై ఆధారపడి రైతులు వ్యవసాయాన్ని కొనసాగించారు. దీనితో పశుగ్రాసం బంగారానికి పెరిగినట్లు అధిక ధరలకు రైతులు విక్రయిస్తున్నారు. గత సంవత్సరం ఎకరం పశుగ్రాసం 4 నుండి 5 వేల రూపాయల వరకు అమ్మగా, ఈ సంవత్సరం అదే ఎకరం పశుగ్రాసం 7 నుండి 8 వేల రూపాయల వరకు ప్రస్తుతం అమ్మకాలు జరుగుతున్నాయి. మార్చి నెల నాటికి పశుగ్రాసం ఎకరం 10 వేల రూపాయల వరకు చేరుకుంటుందని దీనితో పశువులను పోషించడం భారంగా మారనుందని పశుపోషకులు బహిరంగంగానే వెల్లడిస్తున్నారు. దీనికి తోడు సుదీర్ఘ ప్రాంతాలైన చీరాల, ఒంగోలు వంటి ప్రాంతాల నుండి వచ్చి పశు గ్రాసాన్ని కొనుగోలు చేస్తున్నారు.